క్లుప్తంగా

నేడు ఉప్పాల రాము ప్రచారం

గూడూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము మంగళవారం గూడూరు మండలంలో ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పర్లం పెదబాబు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు పోసినవారిపాలెంలో ప్రారంభమయ్యే ర్యాలీ కంకటవా, రామానుజవత్తర్లపల్లి, లేళ్లగరువు, గండ్రం, ముక్కొల్లు, జక్కంచర్ల, గురిజేపల్లి, కలపటం, పినగూడూరులంక, తుమ్మలపాలెం, గూడూరు, కోకనారాయణపాలెం, నారికేడాలపాలెం, ఆకులమన్నాడు, కప్పలదొడ్డి గ్రామాల్లో సాగనుంది. ఆయా గ్రామాల పార్టీ నాయకులు ఉప్పాల రాము పర్యటనను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పెదబాబు కోరారు.

వైఎస్సార్ సీపీతోనే పేదల ఆర్థిక ప్రగతి



మంగళాపురం(చల్లపల్లి): వైఎస్సార్ సీపీతోనే పేదల ఆర్థిక ప్రగతి సాధ్యమని నియోజకవర్గ యువ నాయకుడు సింహాద్రి వికాస్ అన్నారు. సోమవారం సాయంత్రం మంగళాపురం శివారు ఈనాయిపాలెంలో స్థానికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వికాస్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరికం తగ్గిందన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబును గెలిపించాలని కోరారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం



కోడూరు: వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నాయి. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబును గెలిపించాలని నేతలు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. సోమవారం కోడూరు 8,9 వార్డులో ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా, గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, కోట పద్మావతి వరప్రసాద్, వెన్నా ప్రసాద్, బడే గంగాధర రావు, తిమ్మన నాంచారయ్య, ఇంకొల్లు మురళీకృష్ణ, చిలకలపూడి ధర్మయ్య, ఆకురాతి తాతయ్య, తదితరులు ప్రచారం చేశారు.

5న ఆత్మీయ సమ్మేళనం

చల్లపల్లి: స్థానిక ఎస్ఆర్‌వైఎస్పీ హైస్కూల్ 1991 – 92 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మే ఐదో తేదీన జరుగుతుందని మిత్ర బృందం ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ బ్యాచ్ ఆరు సెక్షన్లలో చదువుకున్న మొత్తం 300ల మంది విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

మంచి చేసిన ముఖ్యమంత్రికి అండగా నిలుద్దాం

లంకపల్లి(ఘంటసాల): కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హులు అందరికీ మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు అన్నారు. లంకపల్లి పంచాయతీ శివారు ఇందిరాకాలనీలో ఆదివారం రాత్రి ఏఎంసీ చైర్మన్ వీర వెంకటేశ్వరరావు స్థానికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీలకు గుర్తింపు ఇచ్చారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో సంక్షేమ పథకాలు అమలు చేసి ఇంటికి పెద్దకొడుకులా ఆదుకున్నారని కొనియాడారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.. అవనిగడ్డ ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి ముఖ్యమంత్రిగా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నేతలు కొమ్ముకూరి రాజశేఖర్, కొల్లూరి పద్మారావు, కుంపటి భగవన్నాథరావు, మట్టా సందీప్, నడకుదురు జనుష్ కుమార్, కొడాలి గౌతం, పెనుమాక బాబు, శీలం సీమోను, కొడాలి సురేష్, కాటూరి ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ

కృత్తివెన్ను: వృద్ధులు, దివ్యాంగులు ఇతర లబ్ధిదారులకు మే నెల పింఛన్ సొమ్ము నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వలంటీర్ ద్వారా పింఛన్ల పంపిణీ వద్దని ఎన్నికల కమిషన్‌కు ప్రతిపక్షాలు ఫిర్యాదు చేయడంతో ఏప్రిల్‌లో సచివాలయాల వద్ద పింఛన్ పంపిణీ చేశారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వేసవి ఎండల్లో లబ్ధి దారులు సచివాలయాలకు వచ్చి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో వారి బ్యాంక్ ఖాతాలకే పింఛ్‌సొమ్ము జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలో 6,939 మంది లబ్ధిదారులకు మే నెల పింఛన్ల పంపిణీ జరగనుంది.

బ్యాంక్ ఖాతాల్లోకి పింఛన్ నగదు

కోడూరు: మండలంలో 75 శాతం మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లోకే పెన్షన్ నగదు జమ చేయనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. మండలంలో 7,413 మంది లబ్ధిదారులు ఉన్నారు. 5,053 మంది బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేస్తామని, మిలిగిన 2,360 మంది ఇళ్లకు సచివాలయ సిబ్బంది వెళ్లి పెన్షన్ నగదును అందిస్తారని వివరించారు. ఈ విధానంపై సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

జగనన్న వెంటే ప్రజలు

- ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు
- రోడ్డు షోలో ఉప్పాల రాము
- వైఎస్సార్ సీపీలో చేరిన రామవరపుమోడి మాజీ సర్పంచ్ కొండ



రామవరపుమోడిలో పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ తదితరులకు పార్టీ కండువాలు కప్పుతున్న రాము

బంటుమిల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటి ముంగిటకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) అన్నారు. బంటుమిల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం విజయీభవ యాత్రలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వెంటరాగా రోడ్డు షో నిర్వహించారు. నాగన్నచెరువు గ్రామం నుంచి బయలుదేరిన రోడ్డు షో మల్లంపూడి, చోరంపూడి, ములపర్రు, ఆముదాలపల్లి, రామవరపుమోడి, పెదతుమ్మిడి, చినతమ్మిడి గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉప్పాల రాము మాట్లాడుతూ.. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు అందజేసి వారి మనస్సులో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. దళారులు లేకుండా సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి పెడన ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వి.చిన బాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు టి.శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ పి.బాబూ రావు, వైస్ ఎంపీపీ ఒ.చిన్నారిబాబు, సర్పంచ్ బండారు చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ జి.శేషగిరి, పార్టీ నాయకులు ఎస్.మహేష్, మట్టా నాగబాబు, ఎం.నాగేశ్వరరావు, పి.బుజ్జి, ఎం.రాజబాబు, ఎం.వెంకటేశ్వరరావు, పి.పుష్ప, జి.వి.రాజు, వై.శివ, కె.వెంకటేశ్వరరావు, డి.సాంబశివరావు, సాగర్, జి.కొండలరావు పాల్గొన్నారు.



బంటుమిల్లి మండలంలో విజయీభవ యాత్రలో పాల్గొన్న పార్టీ నాయకులు, అభిమానులు.

పార్టీలో పలువురి చేరిక

మండలంలోని రామవరపుమోడి పంచాయతీ మాజీ సర్పంచ్ గూడవల్లి ఏడుకొండలు తన అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఉప్పాల రాము కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లంపూడి, నాగన్నచెరువు గ్రామాల్లో పలువురు ఉప్పాల రాము సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండ తదితరులు ఉప్పాల రామును ఘనంగా సత్కరించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి హామీ

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ప్రాధాన్యత తాగునీటికే ఇస్తానని వైఎస్సార్ సీపీ అభ్యర్థి రాము మహిళలకు హామీ ఇచ్చారు. విజయీభవ యాత్రలో భాగంగా తమ గ్రామానికి వచ్చిన రాముకు మహిళలు తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. రాము వాహనం దిగి వచ్చి మహిళల సమస్యను ఓపికతో ఆలకించారు. పార్టీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారు సంతోషంతో జై జగన్, జై రాము అంటూ నినాదాలు చేశారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం



నక్కవానిదారిలో మాట్లాడుతున్న రమేష్‌బాబు



పెదకళ్లేపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న కెప్టెన్ లక్ష్మి

కోడూరు: అధికారంలోకి వచ్చిన తరువాత అవనిగడ్డ నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి, మళ్లీ ధైర్యంగా ఓట్లు అడిగేందుకు జనం మధ్యకు వచ్చామని వైఎస్సార్ సీపీ అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. నక్కవానిదారి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రమేష్‌బాబు మాట్లాడారు. దివిసీమ రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన 22ఏ నిషేధిత భూములు, చుక్కల భూముల సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు. అవనిగడ్డ ప్రభుత్వాస్పత్రిలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని, కోడూరు–అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేశామని, చివరి భూములకు కూడా పుష్కలంగా సాగునీటిని అందించామని, ధాన్యానికి గిట్టుబాటు ధర ఇస్తున్నామని వివరించారు. కరోనా లాంటి విపత్కర సమయంలో కనిపించని విపక్ష నేతలు నేడు ఓట్లు కోసం ఇంటింటా తిరుగుతున్నారని విమర్శించారు. ఎదురుమొండి వారధి నిర్మాణానికి నాబోర్డు నుంచి నిధులు సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికలు పూర్తయ్యాక పనులు పూర్తిచేస్తామని రమేష్‌బాబు తెలిపారు. ప్రజలందరూ ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని రమేష్‌బాబు కోరారు.

బాలశౌరి, బుద్ధప్రసాద్ తీరుపై విమర్శలు

వైఎస్సార్ సీపీ ఎంపీగా గెలిచిన బాలశౌరి జనసేనలో చేరి ముఖ్యమంత్రి, పార్టీ నేతలపై విమర్శలు చేయడం సిగ్గుచేటని రమేష్‌బాబు మండిపడ్డారు. పార్టీ కండువాలు మార్చే అలవాటు లేదంటూనే బుద్ధప్రసాద్ జనసేనలో చేరారని విమర్శించారు.

పేదల ఆశాకిరణం జగనన్న

పెదకళ్లేపల్లి(మోపిదేవి): బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మి అన్నారు. మండలంలోని పెదకళ్లేపల్లి గ్రామ సచివాయం-1 పరిధిలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు కుమార్తెలు ఉజ్వల, నిశ్చల, అల్లుడు డాక్టర్ రంగనాథ్, మేనల్లుడు డాక్టర్ గంగాధర నాయుడు, పార్టీ నాయకులు గరికిపాటి వెంకటేశ్వరావు, గండు దుర్గారావు, అరజా వెంకట చలపతిరావు, అరజా లక్ష్మీతులసి, అరజా వెంకట సుబ్బారావు, చెన్నకేవుల నాని, కొండేటి నరసింహారావు, గండు సాంబశివరావు, నెరుసు వెంకట శివరావు, గండు నరసింహారావు, గండు వెంకటేశ్వరావు, బోగాది ముసలయ్య, ఆకుల రమణ పాల్గొన్నారు.

టీడీపీలో జనసేన విలీనం ఖాయం

అచ్చెంపాలెం(ఘంటసాల): ఈ ఎన్నికల తర్వాత జనసేన పార్టీని టీడీపీలో విలీనం చేయడం ఖాయమని సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల మండలం అచ్చెంపాలెంలో ఎమ్మెల్యే రమేష్ బాబు, ఆయన తనయుడు, యువనేత వికాస్‌లు, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కుమార్తెలు ఉజ్వల, నిశ్చల, మేనల్లుడు గంగాధర్ రాయుడు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా రమేష్‌బాబును, బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. అచ్చెంపాలెం గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, శ్రీకాకుళం పీఏసీఎస్ చైర్‌పర్సన్ యడ్లపల్లి బసవయ్య, కోటేశ్వరరావు, సనకా కృష్ణమోహన్, దాకినేని వీరాంజనేయులు, రాధాకృష్ణ, కాలారి నాని, ప్రసాద్, సురేష్, పూసల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు ఉజ్వల, నిశ్చల, మేనల్లుడు డాక్టర్ గంగాధర్ రాయుడు ప్రచారం నిర్వహించారు. గోగినేనిపాలెం సర్పంచ్ కుంపటి సుశీల, ఉపసర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కుంపటి శరత్ బాబు, వార్డు సభ్యులు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..

పెడన: సార్వత్రిక ఎన్నికలకు పెడన నియోజకవర్గ బరిలో పది మంది ఉన్నారు.



ఉప్పాల రాము వైఎస్సార్ సీపీ




కాగిత కృష్ణప్రసాద్ టీడీపీ


సోమవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తైంది. స్క్రూటినీ తరువాత ఆమోదం పొందిన పది మంది అభ్యర్థుల్లో ఎవరూ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. దీంతో పది మంది పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారి పి.వెంకటరమణ వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి రమేష్ ఉప్పాల(రాము)కు సీలింగ్ ఫ్యాన్, టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ బైస్కిల్, కాంగ్రెస్ అభ్యర్థి శొంఠి నాగరాజుకు హస్తం, బీఎస్పీ అభ్యర్థి ఈడే కాశీవిశ్వేశ్వరరావు ఏనుగు గుర్తు కేటాయించామన్నారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి రేవతీదేవి సబ్బిశెట్టికి ఫ్లూట్, యుగ తులసీ పార్టీ నుంచి విష్ణుమూర్తి కాట్రగడ్డకు రోడ్డు రోలర్, స్వతంత్ర అభ్యర్థులు సమ్మెట వెంకన్నబాబుకు బకెట్, సేనా పతి గోపీకి రింగ్, కాగిత శ్రీహరి కృష్ణప్రసాద్‌కు హ్యాండ్ కార్ట్, జమదగ్ని రాజులపాటి గన్నకిసాన్ గుర్తులు కేటాయించామని వివరించారు. ఏఈఆర్వో ఆర్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ బరిలో 12 మంది అభ్యర్థులు

అవనిగడ్డ: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అవనిగడ్డ నియోజకవర్గం నుంచి మొత్తం 12 మంది పోటీలో ఉన్నారు.



సింహాద్రి రమేష్‌బాబు వైఎస్సార్ సీపీ



మండలి బుద్ధప్రసాద్ జనసేన

నామినేషన్ల పరిశీలన అనంతరం మొత్తం 13 మంది ఉండగా ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన మండలి వెంకట్రామ్ (రాజా) సోమవారం ఉపసంహరించడంతో 12 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వారిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, జనసేన నుంచి మండలి బుద్ధప్రసాద్, కాంగ్రెస్ నుంచి అందె శ్రీరామమూర్తి, బీఎస్పీ నుంచి గుంటూరు నాగేశ్వరరావు, జైభీమ్ భారత్ పార్టీ నుంచి సముద్రాల అంబేడ్కర్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి బోయిన బుద్ధప్రసాద్, భారత్ పిరమిడ్ పార్టీ నుంచి ముంగర వెంకట నాంచారయ్య, జాతీయ జనసేన పార్టీ నుంచి వెంట్రప్రగడ ఆనంద్‌కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నాదెళ్ల గిరిధర్‌నాయుడు, తాడంకి చంటి, నీలా మనోహర్, మత్తి పుష్పకుమార్ పోటీలో ఉన్నట్లు ఆర్వో బాల సుబ్రహ్మణ్యం తెలిపారు.

బందరు బరిలో 14 మంది

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.



పేర్ని కిట్టు వైఎస్సార్ సీపీ



కొల్లు రవీంద్ర టీడీపీ

వైఎస్సార్ సీపీ నుంచి పేర్ని వెంకట సాయి కృష్ణమూర్తి (కిట్టు), టీడీపీ నుంచి కొల్లు రవీంద్ర, కాంగ్రెస్ నుంచి అబ్దుల్ మతీన్, బీఎస్పీ నుంచి సోడాడ బాలాజీ, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుంచి ఆదోతు తులసీ, భారత చైతన్య యువజన కాంగ్రెస్ పార్టీ నుంచి కోన నాగార్జున, పిరమిడ్ పార్టీ నుంచి వక్కలగడ్డ పవన్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా అంగర చాముండేశ్వరి, అమ్మిరెడ్డి రజని, షేక్ ఆరిఫ్‌పాషా, కోటప్రోలు సునీల్‌బాబు, చింతపల్లి మనోహర్, ఈడే భాస్కరరావు, కూనపరెడ్డి లక్ష్మీకిరణ్ ఎన్నికల బరిలో మిగిలారు.

కార్తికేయుడికి వెండి వస్తువుల సమర్పణ



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెనాలికి చెందిన శ్రీ సాయి వెంకయ్య శిష్య బృందం సుమారు రూ.47 వేల విలువైన వెండి వస్తువులను సోమవారం సమర్పించింది. ఉదయం ఆలయానికి చేరుకున్న ఈ బృందం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ్యలు చేయించింది. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణకు 550 గ్రాముల వెండి చెంబు, వెండి ప్లేటు మధ్యలో బంగారు పువ్వు, వెండి ఉద్ధరిణి, వెండి పంచపాత్రలు అందజేసింది. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

మెరకనపల్లి(మోపిదేవి): ఎన్నికలపై ఓటర్ల అవగాహన అవసరమని మోపిదేవి ఎస్ఐ వై.వి.వి.సత్యనారాయణ సూచించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని మెరకనపల్లిలో ప్రజలతో ఆయన సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నిక ల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా పూర్తి స్థాయిలో అధికారులకు సహకరించాలని సూచించారు. మోపిదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయంలో భజన

నాగాయతిప్ప (మోపిదేవి): గ్రామంలో వేంచేసిన శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం మహిళలు భజన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ జిల్లా శాఖకు చెందిన ధర్మాచార్యులు గరికపాటి వీరాంజనేయులు నేతృత్వంలో ఈ భజన భక్తి శ్రద్ధలతో జరిగింది.

ముమ్మరంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ

గూడూరు: ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. పోలింగ్ బూత్‌ల వారిగా బీఎల్‌ఓలు తమ పరిధిలోని ఓటర్లకు స్లిప్పుల పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు స్లిప్పుల పంపిణీలో పోలింగ్ ఏజెంట్లు పాల్గొంటున్నారు. స్లిప్పుల పంపిణీతో పాటు ఏ రోజు పోలింగ్ నిర్వహిస్తారు.. పోలింగ్ కేంద్రం ఎక్కడ అన్న వివరాలను వెల్లడిస్తున్నారు.

ఓటర్లకు ఇంటి వద్దనే స్లిప్పుల పంపిణీ

మోపిదేవి: సార్వత్రికల సందర్భంగా ఓటర్ల అందరికీ వారి ఇంటివద్దనే స్లిప్పులు అందచేయన్నట్లు తహసీల్దార్ శ్రీవిద్య సోమవారం తెలిపారు. మండలంలోని 38 పోలింగ్ కేంద్రాల పరిధిలో 28,790 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వారందరికీ ఇంటి వద్దనే స్లిప్పులను సోమవారం నుంచి అందజేస్తున్నామని వివరించారు.

బందరులో పేర్ని కిట్టు ముమ్మర ప్రచారం



కోనేరుసెంటర్: జగనన్నను గెలిపించుకుని రాష్ట్రంలో జనరంజక పాలనను తెచ్చుకుందామని వైఎస్సార్ సీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పిలుపునిచ్చారు. మండలంలోని అరిశేపల్లి గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సార్లు బటన్ నొక్కిన జగనన్న కోసం వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా ఒక్కసారి బటన్ నొక్కి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలంతా ప్రశంసలు కురిపిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావటం ఖాయమని ఎన్నికల్లో ప్రచారంలో ప్రజలు తనతో చెబుతున్నారని సంతోషం వ్యక్తంచేశారు. తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

మచిలీపట్నం టౌన్: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నగరంలోని పలు డివిజన్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అచ్చాబా ఆధ్వర్యంలో పార్టీ మైనార్టీ విభాగం నగర నాయకులు టేక్య ప్రాంతంలో ప్రచారం చేశారు. 36వ డివిజన్లో కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్ ఆధ్వర్యంలో రాజుపేట ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నూకల ప్రసాద్, సమలం వెంకన్న, దార్ల చెన్నకేశవరావు, దమ్ము కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు ప్రజల సంపూర్ణ మద్దతు

వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి



తుమ్మలపాలెంలో మాట్లాడుతున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు

గూడూరు: రాష్ట్రంలో 58 నెలల పరిపాలనలో తమకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని వైఎస్సార్ సీపీ బందరు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. గూడూరు మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. తుమ్మలపాలెం సర్పంచి కోడే రేణుకాదేవి స్వగృహంలో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. డాక్టర్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఐదేళ్లలో కూడా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగనున్నాయని వివరించారు. ప్రజల్లో ఈ విషయాలను తీసుకెళ్లి ప్రతి ఒక్కరిని చైతన్య పర్చాలని కోరారు. పార్లమెంటు సభ్యుడిగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు, కేడీసీసీబీ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బూరగడ్డ శ్రీకుమార్, పర్లం పెదబాబు, కోడే రేణుకాదేవి, కారుమంచి కామేశ్వరరావు, జక్కా ధర్మారాయుడు, గుడివాడ సుబ్రహ్మణ్యేశ్వరరావు, కోడే వెంకటేశ్వరరావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 60 జనసేన కుటుంబాల చేరిక



జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఉప్పాల రమేష్(రాము)

పెడన: వైఎస్సార్ సీపీలో జనసేన నుంచి 60 కుటుంబాల వారు సోమవారం చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కండువా కప్పుకొన్నారు. సీఎం వైఎస్ జగన్ పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామని మండలంలోని నెలకొండపల్లి, పెనుమల్లి, చోడవరం గ్రామాల యువత, పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గరికపాటి రవితేజ, బత్తిన నాగచిరంజీవి, అర్జా శ్రీరామ్, నాగబాబు, బొమ్మసాని అనిల్, చిట్టిబొమ్మ శీను, ఆరేపల్లి కొండబాబు, పామర్తి కొండలరావు, మట్టా మణికంఠ, బొమ్మిశెట్టి మణికంఠ, పత్తి గోపి, జన్నబత్తుల సాయికిరణ్, దేవరపల్లి బసవ శంకరావు తదితరులు పార్టీలో చేరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, పెనుమల్లి సర్పంచ్ గరికిపాటి వెంకటరామానాయుడు, పార్టీ నాయకులు గజ్జల రాజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతికి జగనన్న కృషి

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక



ఉప్పలకలువగుంటలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

పెడన: పేదల గురించి ఆలోచన చేసి, వారి ఆర్థికాభ్యున్నతికి కృషిచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు మనమంతా అండగా ఉండి ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు రెండూ ఫ్యాన్‌కు వేద్దామని అన్నారు. సోమవారం ఆమె పెడన మండలంలోని ఉప్పలకలువగుంట, ఉప్పలకలువగుంటపాలెం, కమలాపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. తొలుత గ్రామదేవత అంకాలమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలుకరిస్తూ, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. మ్యానిఫెస్టో ప్రకటించినా అమలు చేయని ఘనుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. అమలుకాని హామీలు ఇస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. తన భర్త ఉప్పాల రమేష్(రాము) ఎమ్మెల్యేగా నిలబడ్డారని, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావు పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించడానికి రెండు ఓట్లూ ఫ్యాను గుర్తుకువేయాలని కోరారు.

హారికతో పాటు ఎంపీ అభ్యర్థి పర్యటన

ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఉప్పాల హారికతో కలిసి ఉప్పలకలువగుంట గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామంలోని ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. ఎంపీపీ రాజులపాటి వాణి, పెడన ఏఎంసీ చైర్‌పర్సన్ గరికపాటి చారుమతి, కొండవీటి నాగబాబు, వైఎస్ ఎంపీపీ యాదంరెడ్డి వరప్రసాద్, గుడిసేవ శ్రీనివాసరావు, బొల్లా శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

మచిలీపట్నంటౌన్: విద్యార్థులు విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలుతారని డీఈఓ తాహెరా సుల్తానా అన్నారు. నగరంలోని సన్ స్టార్ స్కూల్లో సోమవారం స్టార్ విద్యాసంస్థలు, శ్రీ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో స్కూల్ టాపర్స్ అండ్ ర్యాంకర్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తాహెరా సుల్తానా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పదో తరగతిలో 550కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను స్టార్ విద్యాసంస్థలు, శ్రీ పబ్లిషర్స్ ప్రతినిధులు సన్మానించారు. ప్రతి స్కూల్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు బహుమతులు అందించారు. 500 లకు పైగా మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యిచొప్పున అందజేశారు. 39 ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణులైన 107 మంది, 32 ప్రైవేటు పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణులై 103 మంది విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో డీవైఈఓ బి.ఎస్.సి.సింగ్, ఎంఈఓలు ఎం.వి.ఎస్.దుర్గాప్రసాద్, వై.ఎస్.ఆర్.కె.గురుప్రసాద్, గూడూరు ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్స్ ఎం.ఎల్.ఆదిత్య, ఎం.చంద్రశేఖర్, అకడమిక్ మెంటర్ పి.శ్రీరామ్, మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎ.స్వామి, అకడమిక్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.